# శ్రీనివాస్ నగర్ రైల్వే స్టేషన్ పట్టించుకోండి ఉదయం

## ఇంటర్సిటీ దేవగిరి ఎక్స్ప్రెస్లు హోల్టింగ్ ఇవ్వాలి

## ఐదు సెకండ్లు ఆపాలని డిమాండ్ తెలంగాణ జై భీమ్ ఆర్మీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెదక్ జిల్లా జై భీమ్ అధ్యక్షులు విజయ్ డిమాండ్ చేశారు







మెదక్ జిల్లా,
ప్రతినిధి బాలా గౌడ్(శుభోదయం న్యూస్):

మెదక్ జిల్లా మాసాయిపేట్ మండల శ్రీనివాస్ నగర్ రైల్వే స్టేషన్ కు ఎంపీ రఘునందన్ రావు నిధులు కేటాయించి సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ భీమ్ ఆర్మీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మెదక్ జిల్లా అధ్యక్షుడు విజయ్ అన్నారు, అదేవిధంగా శ్రీనివాస రైల్వే స్టేషన్ చుట్టుపక్కల 30 గ్రామాల ప్రజలు రైల్లో ప్రయాణిస్తూ చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని పేర్కొన్నారు, గత ప్రభుత్వ పాలకులు శ్రీనివాస రైల్వే స్టేషన్ పై తప్పుడు నివేదికలు ప్రభుత్వానికి ఇచ్చి స్టేషన్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని ఆయన విమర్శించారు. ఈ రైల్వే స్టేషన్ లో ఉదయం ఇంటర్సిటీ మధ్యాహ్నం దేవగిరి ఎక్స్ప్రెస్ ఆపాలని 30 సంవత్సరాల నుంచి వివిధ పత్రికల ద్వారా మరియు టీవీల ద్వారా సమస్యను వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుల్లిన స్పందించడం లేదని ఆయన వాపోయారు. రాత్రిలు రైల్వే స్టేషన్ అంధకారంలో ఉంటుందని అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, రాత్రి సమయంలో ప్రయాణికులు స్టేషన్ కు వెళ్లాలంటే భయపడుతున్నారని తెలిపారు. జాతీయ రహదారికి ఎనిమిది వందల మీటర్ల దూరంలో ఉన్న ఈ రైల్వే స్టేషన్ కు ఇప్పటికైనా స్థానిక ఎంపీ రఘునందన్ రావు స్పందించి రైల్వే స్టేషన్ కు నిధులు కేటాయించి ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెదక్ జిల్లా అధ్యక్షుడు విజయ్

# వాయిల సింగవరం గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు కి ఘన సన్మానం





అనంతగిరి(శుభోదయం న్యూస్):

మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో ఈరోజున గత 20 సంవత్సరాలుగా గ్రామంలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేసి ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికలలో గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేసి ఘన విజయం సాధించిన గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు కి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం మేట్లు మరియు కూలీలు ఈ రోజున ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా మేట్లు మరియు కూలీలు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేసిన నందిగామ శ్రీనివాసులు సేవలను కొనియాడారు గ్రామ సర్పంచ్ గా నందిగామ శ్రీనివాసులు నేతృత్వంలో గ్రామం మరింత పురోభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ పిఎసిఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు మేట్లు కొల్లు సుబ్బారావు బుర్రా వీరబాబు గడ్డం వీరబాబు హనుమంతు లక్ష్మీ నరసింహారావు నేరెళ్ళ నర్సయ్య చింతకాయల నాగేంద్ర కొల్లు సీతరామయ్య బాదర బోయిన నాగేంద్ర దాసరి రమాదేవి శీలం శోభారాణి మేళ్ళచెర్వు చిన బిక్షం గరిడేపల్లి ధనమూర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు కంటు వేణు తదితరులు పాల్గొన్నారు

# ద్విచక్ర వాహనంపై క్షేత్రస్థాయిలో భూభారతి దరఖాస్తులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్
(శుభోదయం న్యూస్):



భూభారతి సమస్యల పరిష్కారం కోసం చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు. మంగళవారం కేటిదొడ్డి మండలం పాగుంట గ్రామ శివారులోని 103 సర్వే నంబర్లో భూభారతి కింద పట్టా భూములు నిషేధిత భూముల జాబితాలో ఉండటంతో ఏర్పడిన సమస్యపై దరఖాస్తు చేసుకున్న స్థానిక రైతులను కలెక్టర్ ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను తెలుసుకు న్నారు.ఈ సందర్భంగా గ్రామంలో దారి సరిగా లేకపోవడం వల్ల బైక్పై వ్యవసాయ భూముల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంబంధిత భూముల పూర్వ రికార్డులు, సర్వే వివరాలు, డాక్యుమెంట్లను సమగ్రంగా కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి రూల్స్ మరియు రెగ్యులేషన్స్ ప్రకారం నిషేధిత భూములపై వచ్చిన ప్రతి దరఖాస్తును పూర్వపు రికార్డులు, సర్వే డాక్యుమెంట్లు, ఫీల్డ్ సర్వే ఆధారంగా పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును న్యాయపరమైన విధానంతో, పారదర్శకంగా,ఎటువంటి సందేహాలకు తావు లేకుండా పరిష్కరించాలని స్పష్టం చేశారు.అనంతరం కేటిదొడ్డి మండలం, కేటీదొడ్డి గ్రామంలోని 67 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ ద్విచక్ర వాహనంపై వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దరఖాస్తులో ఉన్న మిస్సింగ్ సర్వే నంబర్లను ఫీల్డ్లో స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు,భూ యజమానుల సమస్యలు, అభ్యంతరాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల్ డి.పి.ఓ గారికి కొండాపురం పంచాయతీ సెక్రటరీ పై ఫిర్యాదు చేసిన!! బిజెపి ఉప సర్పంచ్ 8 మంది వార్డు సభ్యులు!!

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్
(శుభోదయం న్యూస్):



కేటి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో మంగళవారం గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు కొండాపురం గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఎలాంటి ఎజెండా నోటీసులు ఇవ్వకుండా గా మంగళవారం ఉదయం కొండాపురం గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ఉప సర్పంచ్ ను 8 మంది వార్డు సభ్యుల ను గౌరవం తగ్గించి గ్రామ సభ నిర్వహించిన పంచాయతీ సెక్రెటరీ పై చర్యలు తీసుకోవాలి అని మంగళవారం గద్వాల్ డి.పి.ఓ కి ఉప సర్పంచ్ 8 మంది వార్డు సభ్యులు వినతి పత్రం ద్వారా కొండాపురం పంచాయతీ సెక్రటరీ పై తగు చర్యలు తీసుకోవాలి అని గద్వాల్ డి.పి.ఓ. కి ఫిర్యాదు చేశారు... ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ 8 మంది వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు....!!

## పిల్లల ఉజ్వల భవిష్యత్తే మా లక్ష్యం

**నాగార్జునసాగర్ గురుకుల ప్రిన్సిపాల్ రవికుమార్**

నాగార్జునసాగర్ జనవరి 6 ( శుభోదయం న్యూస్ )



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న వెనుకబడిన, సాంఘిక, గిరిజన గురుకుల పాఠశాలలో ప్రవేశాల ప్రక్రియ 2026–27 విద్యా సంవత్సరానికి దరఖాస్తు చేసుకోవాలని జనవరి 21–2026 ఆఖరి తేదీ అని ప్రిన్సిపాల్ రవి కుమార్ తెలిపారు,ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారిణి స్వప్న ఆదేశాల ప్రకారం నాగార్జునసాగర్ చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో నివసించే విద్యార్థులకు ఇది ఒక మంచి అవకాశమని ఆయన అన్నారు.5 వ తరగతి లో ప్రవేశంతో పాటు 6 వ తరగతి నుండి 9 వ తరగతులలో మిగిలిన ఉన్న ఖాళీల భర్తీ కి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని అన్నారు ఇక్కడ విద్యతో పాటు నైపుణ్యత తో కూడిన శిక్షణ ఇవ్వటం జరుగుతుందని,ఇంగ్లీష్ మీడియంలో బోధన,మంచి పౌష్టికాహారం తో కూడిన భోజనం ఏర్పాటు చేయటం జరుగుతుందని దరఖాస్తు చివరి తేదీ జనవరి 21, 2026 అర్హత పరీక్ష ఫిబ్రవరి 22 వ తారీఖున ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు ఉంటుందని అర్హత ఉన్న విద్యార్థులు గడువు తేదీ కంటే ముందుగానే ధరఖాస్తు చేసుకోవాలని తల్లితండ్రులు ఈ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని త్వరపడి ఆన్లైన్ ద్వారా దగరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు.

## హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఇంచార్జ్ గా షాదుల్లా మొహమ్మద్

సిద్దిపేట జిల్లా జనవరి 6, శుభోదయం న్యూస్



సిద్దిపేట జిల్లా గజ్వేల్ కి చెందిన యువ నాయకుడు సాధుల్ మొహమ్మద్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ జాతీయ కమిటీ నిర్ణయం మేరకు, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్గా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండోసారి ఈ బాధ్యతను అప్పగించినందుకు ఆయన అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డికి, జాతీయ డైరెక్టర్ వెంకటేశ్వర్లుకి మరియు సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా షాదుల్లా మొహమ్మద్ మాట్లాడుతూ.. మానవ హక్కుల పరిరక్షణకు, అవినీతి నిర్మూలనకు తన వంతు కృషి చేస్తానని పునరుద్ఘాటించారు. సామాన్య ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు సంస్థ అండగా నిలుస్తుందని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. గతంలో జిల్లా ఇన్ఛార్జ్గా చేసిన సేవలను గుర్తించి, తిరిగి అదే బాధ్యతను అప్పగించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలో సంస్థను మరింత బలోపేతం చేస్తానని, సామాజిక సేవలో చురుకైన పాత్ర పోషిస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఓటర్ జాబితాలో అభ్యంతరాలను తెలపాలి

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

సిద్దిపేట జిల్లా జనవరి 6, శుభోదయం న్యూస్




ఓటర్ జాబితాలో అభ్యంతరాలను తెలపాలని అని జిల్లా కలెక్టర్ కె. హైమావతి గుర్తింపు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు.పురపాలక ఎన్నికలు త్వరలో నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లాస్థాయిలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, ప్రజ్ఞాపూర్– గజ్వేల్ మున్సిపాలిటీలలో త్వరలో సాధారణ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో ఆయా మున్సిపల్ వార్డులలో ఓటర్ జాబితాను రూపొందించడం జరిగిందని అన్నారు. వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ జాబితాను రూపొందించడం జరిగింది. ఓటర్ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలిపితే ప్రభుత్వానికి తెలియజేస్తామని తెలిపారు. ఈనెల 10వ తేదీన ఫైనల్ ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు మల్లికార్జున్, రమేష్ కుమార్, నాగేంద్ర, బాలకృష్ణ, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో తెలంగాణ ప్రతిష్ఠను చాటిన ఎన్‌ఎస్‌ఎస్ వాలంటర్ డోంగ్రీ నిరోష

**గ్రామీణ నేపథ్యం నుంచి జాతీయ వేదిక వరకు స్ఫూర్తిదాయక ప్రయాణం**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా (శుభోదయం న్యూస్) జనవరి 6



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలోని డోంగ్రీ హోక్టు పంచశీల దంపతుల కుమార్తె, తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణం ఎన్ఎస్ఎస్ యూనిట్5 వాలంటర్, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ రెండో సంవత్సరం విద్యార్థినీ డోంగ్రీ నిరోష, జాతీయ స్థాయి వేదికపై తన ప్రతిభను చాటుతూ జిల్లాకు, రాష్ట్రానికి గర్వకారణం అయ్యారు.22 డిసెంబర్ 2025 నుండి 28 డిసెంబర్ 2025 వరకు, హైదరాబాద్ సమీపంలోని దుండిగల్ ప్రాంతంలో నిర్వహించిన జాతీయ ఏకీకరణ శిబిరంలో డోంగ్రీ నిరోష చురుకుగా పాల్గొని, సేవా భావం, సాంస్కృతిక అవగాహన, జాతీయ ఐక్యతను ప్రతిబింబించేలా ప్రతిభ చూపారు. ఈ శిబిరం విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సమన్వయం, జాతీయ ఐక్యతను పెంపొందించడానికి ఏర్పాటు చేయబడింది.

**దేశ నలుమూలల నుంచి వాలంటీలు ఐక్యతకు బలమైన సందేశం**

ఈ శిబిరానికి దేశంలోని 11 రాష్ట్రాల వాలంటర్లు హాజరయ్యారు. వేర్వేరు భాషలు, వేర్వేరు సంస్కృతులు ఉన్నప్పటికీ, ప్రతీ విద్యార్థి ఒకే జాతీయ భావనతో, ఐక్యత కదలికతో పాల్గొన్నారు. ప్రతి రోజు నిర్వహించిన కార్యక్రమాలు సేవ, సమాజపట్ల బాధ్యత, జాతీయతను బలపరిచేలా రూపొందించబడ్డాయి.డోంగ్రీ నిరోష ప్రతి కార్యక్రమంలో చురుకుగా, క్రమపద్ధతిగా పాల్గొని తన కృషి, సమయపట్టుదల, సహకార భావంతో ఇతర వాలంటీలకు స్ఫూర్తిగా నిలిచారు. ప్రతిరోజూ కొత్త సవాలు, కొత్త అవగాహన, నూతన అనుభవం ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలిచింది.

**తెలంగాణ సంస్కృతికి జాతీయ వేదికపై ఘన ప్రతినిధ్యం**

డోంగ్రీ నిరోష, తెలంగాణ రాష్ట్ర విద్యార్థులతో కలిసి తమ రాష్ట్ర సంప్రదాయాలను జాతీయ వేదికపై అద్భుతంగా ప్రదర్శించారు. డప్పు దరువు, బతుకమ్మ, బోనాలు వంటి నృత్యాలు, పండుగల ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. అలాగే స్వదేశీ క్రీడలు, దేశీయ నాటక ప్రదర్శనలు కూడా జాతీయతను ప్రతిబింబించాయి. ఆమె చురుకైన, సమన్వయపూర్ణమైన, సేవా భావపూరిత ప్రతిభ జాతీయ వేదికపై ప్రత్యేక గుర్తింపును తెచ్చింది. తెలంగాణ సాంస్కృతిక సంపదను దేశానికి మాత్రమే కాక, ఇతర రాష్ట్రాల విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించడం జరిగింది.

**ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలు**

ప్రతిరోజూ నిర్వహించిన కార్యక్రమాలలో రాష్ట్రాల సాంప్రదాయ నాటకాలు,జాతీయ ఐక్యతను ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శనలు, సమాజపట్ల బాధ్యత, సహకారం, సమన్వయం పెంపొందించే ఆటలు,గ్రామీణ సంస్కృతి, వనజీవి, పర్యావరణంపై అవగాహన,సామూహిక క్రీడలు, ప్రతిభా ప్రదర్శనలు,ప్రతీ రోజు విద్యార్థులు జాతీయతను, సేవా భావాన్ని, సామాజిక బాధ్యతను మరింతగా అవగాహన చేసుకున్నారు. డోంగ్రీ నిరోష ప్రతి కార్యక్రమంలో తన సామర్థ్యాన్ని, చురుకుదనాన్ని, సహకార భావాన్ని చూపుతూ ప్రతీ ఒక్కరి కోసం ప్రేరణగా నిలిచారు.

**తెలంగాణ యూనివర్సిటీ అధ్యాపకుల ఘన అభినందనలు**

డోంగ్రీ నిరోష జాతీయ వేదికపై ప్రతిభ చూపిన సందర్భంలో తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ అంజయ్య అధ్యాపక బృందం విద్యార్థినీ ఘనంగా అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ డోంగ్రీ నిరోష లాంటి యువత నాయకత్వ లక్షణాలతో, సేవా భావంతో, చురుకైన ప్రయత్నంతో జాతీయ స్థాయిలో తెలంగాణను ప్రతినిధ్యం వహించడం గర్వకారణం. యువత చదువులో మాత్రమే కాక, సమాజపట్ల బాధ్యతను, సేవా మనోభావాన్ని పెంపొందించుకోవాలి. ఇలాంటి వాలంటర్ లు క్రమశిక్షణ, కృషి, సమాజ సేవలో యువతకు స్ఫూర్తిగా నిలుస్తారు. జాతీయ ఐక్యత, ప్రాంతీయ సాంస్కృతిక సంపదను జాగ్రత్తగా ప్రదర్శించడం, ఇతర రాష్ట్రాల విద్యార్థులకు అనుసరణీయమని, వారిలో దేశభక్తిని, సేవా భావాన్ని రేకెత్తిస్తుందనీ పేర్కొన్నారు.

**ఎన్ఐసీ అనుభవం సేవ, స్ఫూర్తి, ఐక్యత**

డోంగ్రీ నిరోష ఎన్ఐసీలో పొందిన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ దేశంలోని 11 రాష్ట్రాల వాలంటీలతో కలిసి పనిచేయడం, ప్రతి రోజు సవాళ్లను ఎదుర్కోవడం నా జీవితానికి గొప్ప అనుభవం. ప్రతిరోజూ నిర్వహించిన కార్యక్రమాలు జాతీయతను, సేవా భావాన్ని, సమాజపట్ల బాధ్యతను బలపరిచాయి.తెలంగాణ సంప్రదాయాలను, నాటకాలు, క్రీడలు, ఉత్సవాలను జాతీయ వేదికపై ప్రదర్శించడం నా కోసం మాత్రమే కాక, ఇతర రాష్ట్రాల విద్యార్థుల కోసం ప్రేరణ. ఇలాంటి అవకాశాలు యువతకు జీవితాంతం గుర్తుండే స్ఫూర్తిని ఇస్తాయి. ప్రతి పని, ప్రతి కృషి, ప్రతి సమయనివ్వడంలో సేవా భావం, చురుకుదనం, ఐక్యత ఉండాలి. యుక్త వయస్సులోనే నేర్చుకున్న విలువలు, సంప్రదాయాలను భవిష్యత్తులో దేశాభివృద్ధికి ఉపయోగించుకోవాలనీ డోంగ్రీ నిరోష తెలిపారు.డోంగ్రీ నిరోష సేవా మానసికత, చురుకుదనం, కృషి, సమాజపట్ల బాధ్యత, జాతీయ ఐక్యతలో ప్రతిభ చూపి, యువతకు ప్రేరణగా నిలిచారు. ప్రతి కార్యకలాపంలో చూపిన బాధ్యత, ప్రతిభ, ఐక్యత ఆమె వ్యక్తిత్వం విశిష్టతను మరోసారి నిరూపించాయి.

# బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి, జన్మదిన వేడుకలను విజయవంతం చేయండి

**-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడపట్ల ఈశ్వర్**

సిద్దిపేట జిల్లా జనవరి 6, శుభోదయం న్యూస్



బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడపట్ల ఈశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి జోన్ స్థాయి సమీక్ష సమావేశం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాజీ రాజ్యసభ లోక్ సభ సభ్యురాలు మాయావతి జన్మదిన సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. దేశంలో బహుజనుల కోసం నిజాయితీగా పోరాడే పార్టీ కేవలం బిఎస్పి అని బీఎస్పీ అధినేత్రి మాయావతి, జన్మదిన విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలో రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్, సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండనోళ్ల నరేష్, జిల్లా కార్యదర్శి జేరిపోతుల రవీందర్, హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు నియోజకవర్గ నాయకుడు ములుగు సతీష పంగ బాబు గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడు కొమ్ము చంద్రం అసంబ్లీ కోశాధికారి కర్రె హరికిరణ్ , స్వామి కనక ప్రసాద్, స్వామి పాల్గొన్నారు.

# ప్రవేట్ స్కూల్ పిల్లలకి రోడ్డు భద్రత పై అవగాహన





సిద్దిపేట జిల్లా, జనవరి 6 శుభోదయం న్యూస్

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారులు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం అసోసియేషన్ సభ్యులు సహకారంతో ప్రవేట్ స్కూల్ పిల్లలకి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించుటకై క్విజ్ పోటీలు రహదారి భద్రత నియమాల పైనా వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది.క్విజ్ పోటీకి వ్యాస రచన పోటీ కి పిల్లలనుండి మంచి స్పందన వచ్చిందని సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, ఆనందం వ్యక్తం చేశారు.విజేతలుగా నిలిచిన వారికి గణతంత్ర దినోత్సవం రోజున బహుమతుల ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు .ఇందులో భాగంగా జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కనుక ఇప్పటినుండే పిల్లలకి రహదారి భద్రత నియమాలను నేర్పించడం వలన భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు .మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిద్దిపేట పి శంకర్ నారాయణ పిల్లలతో మాట్లాడుతూ మీ తల్లిదండ్రులకి తోబుట్టులకి ఖచ్చితంగా ద్విచక్ర వాహనంపై వెళ్లేప్పుడు హెల్మెట్ పెట్టుకోమని కారులో వెళ్తే సీట్ బెల్ట్ ధరించమని రహదారి నియమాలు పాటించమని చెప్పవలసిన బాధ్యత మీపై ఉందని సూచించారు. మీరు కూడా భవిష్యత్తులో రోడ్డు భద్రత నియమాలను తూచా తప్పకుండా పాటిస్తూ మంచి పౌరులుగా పేరు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వీ లక్ష్మణ్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ పి శంకర్ నారాయణ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి , ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ సభ్యులు,ట్రాస్మా, ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ ప్రెసిడెంట్ జే మల్లారెడ్డి , టి పి ఎస్ ఏ ప్రెసిడెంట్ భగవాన్ రెడ్డి మరియు ఇతర సభ్యుల పాల్గొన్నారు ఇతర మేనేజ్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## గందరగోళంగా ఉన్న ఓటర్ల జాబితాను సరిచేయాలని అదనపు కలెక్టర్ & కమిషనర్ జె. అరుణ శ్రీ కి వినతి పత్రం

**టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర నాయకులు తోడేటి శంకర్ గౌడ్, ఈదునూరి నర్సింగ్**

పెద్దపల్లి జిల్లా, స్టాఫ్ రిపోర్టర్- (శుభోదయం న్యూస్):



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లలో త్వరలోనే ఎన్నికలు జరగనున్న నేపథ్యం లో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్, రామగుండం నగర పాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ జె. అరుణ శ్రీ ని మర్యాద పూర్వకంగా కలసి పార్టీ పక్షాన కమిషనర్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగాపార్టీ రాష్ట్ర నాయకులు శంకర్ గౌడ్, నర్సింగ్ మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 60 డివిజన్ లలో డివిజన్ వారీగా ఉన్న ఓటర్ జాబితాలలో గందరగోళంగా ఓటర్ల జాబితా ఉందని కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.60 డివిజన్ లలో డివిజన్ వారిగా ఓటర్ జాబితాలో ఒక డివిజన్ నుండి మరొక డివిజనుకు వందల సంఖ్యలో ఓట్లు జంప్ అయ్యాయని ఓటర్ల జాబితాలలో సరిచేయాలి. అదే విధంగా చనిపోయినా వారి ఓట్లు కూడా అలాగే వున్నయి వాటిని కూడా తొలగించాలనీ ఒకవ్యక్తి ఒకే ఓటు కలిగి ఉండాలి కానీ. రెండు మూడు ఓట్లు కలిగి ఉన్నారన్నారు.అలాంటి ఓటర్లను తొలగించాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో పోటీ చేసే కొంత మంది అభ్యర్థులు, దూర ప్రాంతాల్లో ఉన్న బంధువులను రామగుండం నగరపాలక సంస్థ ఓటర్లుగా వారి పేర్లతోనే ఇక్కడ ఓట్లు నమోదు చేయించడం జరిగిందని అన్నారు. ఈ ఓటర్ జాబితాలను పున పరిశీలించి ఓటర్ల జాబితలలో మార్పులు సరిచేయాలని తెలంగాణ రక్షణ సమితి పార్టీ పక్షాన ఇన్చార్జి కమిషనర్ కి వినతి పత్రంలో పేర్కొనడం జరిగింది. వెంటనే ఇన్చార్జి కమిషనర్ స్పందించి రామగుండం తహసిల్దార్‌తో మాట్లాడి త్వరలోనే కొత్త ఓటర్ల జాబితాను రూపొందిస్తామని తెలియజేశారు.

## కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయండి

**--ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కోరిన అఖిలపక్ష బృందం నాయకులు**

పటాన్చెరు : (శుభోదయం న్యూస్)



పరిపాలన సౌలభ్యం, ప్రజల సౌకర్యార్థం కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ పాత అమీన్పూర్ మండల పరిధిలోని ఎనిమిది గ్రామాల అఖిలపక్ష బృంద సభ్యులు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2018లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అమీన్పూర్ పేరుతో కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ, సుల్తాన్పూర్, జానకంపేట, దాయర, ఐలాపూర్, ఐలాపూర్ తాండ, వడకపల్లి గ్రామాలతో కలిసి మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమీన్పూర్ మున్సిపాలిటీనీ జిహెచ్ఎంసి లో విలీనం చేయడంతో పాటు బీరంగూడ, అమీన్పూర్ కేంద్రాలుగా రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విభజనలో అమీన్పూర్ మండలానికి తీవ్ర అన్యాయం జరిగిందని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. 8 గ్రామాల పరిధిలో 60 వేలకు పైగా జనాభాతో పాటు సుల్తాన్పూర్ ఇండస్ట్రియల్ పార్క తో పాటు 40 వేలకు పైగా ఓటర్లు ఉన్నారని వారు తెలిపారు. పరిపాలన సౌలభ్యం, అభివృద్ధి వికేంద్రీకరణ కోసం కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందించాలని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి నూతన డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నూతనంగా ఎన్నికైన సిద్దిపేట నియోజక వర్గ సర్పంచులకు,ఉప సర్పంచులకు ఆత్మీయ సత్కారం

**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, ఎంఎల్సి దేశపతి శ్రీనివాస్, మాజీ ఎంఎల్సి పారుక్ హుస్సేన్.**



**సిద్దిపేట** : నూతనంగా ఎన్నికైన సిద్దిపేట నియోజక వర్గ సర్పంచులకు,ఉప సర్పంచులకు ఆత్మీయ సత్కారం జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, ఎంఎల్సి దేశపతి శ్రీనివాస్, మాజీ ఎంఎల్సి పారుక్ హుస్సేన్ హజరయ్యారు..ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతుసర్పంచ్ ఎన్నికలు గెలవడం ఛాలెంజ్.. ప్రజల నమ్మకం పొందిన వారిని గెలిపించారునా సర్వ శక్తులు ఉపయోగించి మీకు సహాయ సహకారం అందిస్తా. కేసీఆర్ హయాంలో గ్రామాలను ముత్యంలా తీర్చిదిద్దారు.దేశంలో ఎక్కడ లేని విధంగా కేసీఆర్ ప్రతి గ్రామానికి ట్రాక్టర్, డంప్ యార్డ్, వైకుంఠ ధామం ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండేండ్ల నుండి గ్రామాలను మురికి కుపాలగా మార్చారు.కేసీఆర్ హయాంలో దేశంలో అవార్డ్ లు ప్రకటిస్తే తెలంగాణ పేరు ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం లో అవార్డ్ ల పేరే లేకుండా పోయింది.రెండెండ్ల కాంగ్రెస్ పాలన లో పేరుకుపోయిన చెత్తను తీసే బాధ్యత ప్రస్తుత సర్ంచుల పై పడిందికేసీఆర్ గ్రామాలకు ప్రతినెల డబ్బులు వేశారు.రేవంత్ రెడ్డి గ్రామాలకు నిధులు ఇవ్వాలిగతంలో మనం ప్రతిపక్షంలో ఉండి కూడా అభివృద్ధి చేసుకున్నాం. 2017కి ముందు సిద్దిపేట లో 8వేల ఎకరాల్లో మాత్రమే వరి సాగు చేసేవారు, 80వేల ఎకరాల్లో వరిసాగు చేస్తున్నారురేవంత్ రెడ్డి జుట మాటలు మాట్లాడుతున్నారు.సిద్దిపేట ను విద్యాలయాలకు, ఆలయాలకు నిలయంగా, రిజర్వాయర్ లకు నిలయంగా మార్చుకున్నాము అందరం కుటుంబంలా కలసి పనిచేద్దాం.

